జిగేల్‌మంటున్న జీపీలు

కోనరావుపేట మండలం కొండాపూర్‌లో ఇటీవల ప్రారంభించిన నూతన గ్రామ పంచాయతీ భవనం

- సకల వసతులతో గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు
- అందుబాటులోకి రావడంతో గ్రామస్తుల హర్షం

ఇరుకు గదులు.. అరకొర వసతులు.. సమస్యలు చెప్పుకొనేందుకు వస్తే శిథిలావస్థలో దర్శనమిచ్చే భవనాలు.. చెట్ల కిందే సమావేశాలు.. ఇదీ ఉమ్మడి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల పరిస్థితి.. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న పాత గ్రామ పంచాయతీల స్థానంలో విశాలవంతమైన జీపీలు నిర్మించాలని నిర్ణయించింది. కోనరావుపేట మండలంలో 15జీపీ భవనాల నిర్మాణానికి ₹20లక్షల చొప్పున నిధులు కేటాయించింది. కొలనూర్ గొల్లపల్లి, వట్టిమల్ల గొల్లపల్లి, కొండాపూర్‌లో నిర్మాణాలు పూర్తి చేసింది. మిగతాచోట్ల పనులు చివరి దశకు చేరుకోవడంతో పల్లెలు జిగేల్‌మంటున్నాయి. కాగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ సహకారంతో మండల కేంద్రంలో మోడల్ జీపీ భవన (₹50లక్షలు) పనులు శరవేగంగా సాగుతుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

– కోనరావుపేట, జనవరి 8

కొత్త జీపీ కల నేరవేరింది

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ కల నేరవేరింది. గతంలో మా గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థలో చాలా ఇరుకుగా ఉండేది. దీంతో సమావేశాలు చెట్ల కిందే నిర్వహించేది. కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ₹20లక్షలు కేటాయించింది. దీంతో సకల హంగులతో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించి ఇటీవల ప్రారంభించాం. మా హయాంలో జీపీని నిర్మించడం సంతోషంగా ఉన్నది.

– మల్యాల దేవయ్య, సర్పంచ్ (కొండాపూర్)

'గ్రీవెన్స్‌డే'తో సత్వర న్యాయం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- 12 ఫిర్యాదులు స్వీకరణ

తెలంగాణచౌక్: గ్రీవెన్స్‌డేలో బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, జనవరి 8: ప్రజలకు సత్వర న్యాయం అందించేవిధంగా గ్రీవెన్స్ డే కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో 12మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్‌చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తున్నామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్ డే ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

శిక్షణ కోసం జిల్లాకు ట్రైనీ ఐపీఎస్

ఆరు నెలలు ప్రాక్టికల్ శిక్షణ కోసం రాహుల్‌రెడ్డి ఐపీఎస్‌ను జిల్లాకు కేటాయించగా సోమవారం ఆయన ఎస్పీ అఖిల్‌మహాజన్‌కు రిపోర్టు చేశారు. 2022 బ్యాచ్ తెలంగాణకు చెందిన రాహుల్‌రెడ్డి బీటెక్ పూర్తి చేసి సివిల్ సర్వీసెస్ ద్వారా తెలంగాణ క్యాడర్ ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఈ క్రమంలో ఆయన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.

10న ఠాణా దివస్

చందుర్తి, జనవరి 8: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈనెల 10న చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఠాణా దివస్ నిర్వహించన్నుట్లు ఎస్పీ అఖిల్‌మహాజన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

సిరిసిల్ల రూరల్, జనవరి8: నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. మండెపల్లి శివారులోని కేసీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఇక్క డ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

10న సామాజిక తనిఖీ ప్రజావేదిక

వేములవాడ రూరల్, జనవరి 8: వేములవాడ మండల పరిషత్‌లో ఈ నెల 10న ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, 1 ఏప్రిల్ 2022 నుంచి 31మార్చి 2023 వరకు గ్రామాల్లో చేపట్టిన పనులపై అడిట్ చేయనున్నట్లు తెలిపారు. ఆడిట్ బృందం ఈ నెల 6 నుంచి 9వరకు గ్రామాల్లో చేసిన పనులను చర్చించడానికి బుధవారం మండల పరిషత్‌లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

12నుంచి వాలీబాల్ పోటీలు

సిరిసిల్ల రూరల్, జనవరి 8: జిల్లెల్లలో ఈ నెల 12నుంచి మెగా వాలీ బాల్ పోటీలు నిర్వహిస్తున్నామని డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆర్గనైజర్లు ప్రశాంత్, శ్రీధర్, విజయ్, సాయి (93981-45871, 88867-26771, 8297 8-49452, 81424-28392) నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు మండల సమావేశం

బోయినపల్లి, జనవరి 8: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ అధ్యక్షతన మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నల్ల రాజేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తేవాలి

సిరిసిల్ల టౌన్, జనవరి 8: జిల్లాలోని క్రీడా ప్రాంగణాల్లో మిగిలిన పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆయా క్రీడా ప్రాంగణాలను తిరిగి ప్రారంభించి, ఫిజికల్ ట్రైనర్లను భర్తీ చేయాలని కోరారు. ఆయన వెంట మోహన్‌నాయక్, రమేశ్‌నాయక్, ప్రశాంత్, రాజు, తదితరులు ఉన్నారు.

పథకాలపై అవగాహన

రుద్రంగి, జనవరి 8: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బడి తండాలో సోమవారం గ్రామస్తులకు ఎంపీడీవో శంకర్ అవగాహన కల్పించారు. ఇక్కడ సర్పంచ్ మాలీబాయి, ఉపసర్పంచ్ కోటిబాయి, అధికారులు ఉన్నారు.

నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివి

- వారి జీవన ప్రమాణాలు పెంచేలా ప్రణాళికలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సెస్ కార్యాలయంలో డైరెక్టర్ నామాల ఉమను అభినందిస్తున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు అరుణ, మాధవి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

రాజన్న సిరిసిల్ల, జనవరి 8 (నమస్తే తెలంగాణ): మధ్యమానేరు జలాశయ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ముంపునకు గురైన ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అన్నిశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముంపు గ్రామాల ప్రజల జీవనోపాధికి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా పాలన సదస్సులు విజయవంతం చేసినందుకు అధికార యంత్రాంగాన్ని అభినందించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. నకిలీ విత్తనాలతో రైతులకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ధాన్యం నిల్వలకు గోదాం ఉండేలా ప్రతిపాదన రూపొందించాలని సూచించారు. గంగపుత్రులు, ముదిరాజ్‌లను భాగస్వామ్యం చేసేలా ప్రతి గ్రామంలో ఒక మత్స్య సహకార మహిళా సొసైటీ ఉండేలా చూడాలని ఆదేశించారు. రుద్రంగి, వీర్నపల్లి, బండలింగంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలు గుర్తించాలన్నారు. కాళేశ్వరం 9వ ప్యాకేజీ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మోత్కురావుపేట, చందుర్తి రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. వేములవాడ మూలవాగుపై తిప్పాపూర్ వద్ద నిర్మిస్తున్న వంతెన పనులు వేగవంతం చేయాలని సూచించారు. వీర్నపల్లి మండలంలో ఇచ్చిన పోడు భూముల్లో బోర్లు వేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని, సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు భీమ్యా నాయక్, గౌతమి పూజారి, ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, సీఈవో గౌతంరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన సేవలందించండి

వేములవాడ, జనవరి 8: సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ ద్వారా రైతులకు నాణ్యమైన సేవలందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలో పునరుద్ధరించిన సెస్ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. సెస్‌కు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎండీ రామకృష్ణ, డీఈ శ్రీనివాస్, ఏడీలు శ్రీధర్, రమేశ్, సెస్ డైరెక్టర్లు నామాల ఉమ, రేగులపాటి హరిచరణ్‌రావు, ఆకుల దేవరాజం, ఆకుల గంగారం, సుధాకర్, కౌన్సిలర్లు అన్నారం ఉమారాణి, బింగి మహేశ్, సెస్ వినియోగదారుల ప్రతినిధి వెంకట్‌యాదవ్, ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.

క్లస్టర్ ఏర్పాటు చేయాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: బండలింగంపల్లిలో యూరియా బస్తాలు దింపుకొనేందుకు క్లస్టర్ పాయింట్ ఏర్పాటు చేయాలని పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డికి రైతులు వినతిపత్రం అందించారు. సోమవారం బండలింగంపల్లిలో యూరియా బస్తాలు దింపే సమయంలో బస్తాకు అదనంగా రూ.3 చార్జీలు చేస్తున్నారని రైతులు అసహనం వ్యక్తం చేశారు. లింగంపల్లిలో యూరియా బస్తాలు దింపుకొనేందుకు క్లస్టర్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

CHANGE OF NAME
★I, SUNKE CHANDRAIAH, S/o. RAJAIAH, R/o. 2-84, Chinnapur, Buggaram, Jagityal, TS, Have changed my name As SUNKE CHANDU, S/o. RAJAIAH
NT-319321

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సైబర్ నేరగాళ్ల కొత్త గాలం

వేములవాడ, జనవరి 8 : సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. పెరిగిన సాంకేతికత ఆధారంగా, అమాయక ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకొని రెచ్చిపోతున్నారు. రోజుకో తీరున కొత్త ఎత్తులతో బోల్తా కొట్టిస్తూ డబ్బులు కాజేస్తున్నారు. తాజాగా వేములవాడలో శుభకార్యాల పేరిట ఫంక్షన్ హాల్ నిర్వాహకులతో ఫోన్‌లో పరిచయాలు పెంచుకొని పలువురికి కుచ్చుటోపి పెట్టారు. బాధితుల కథనం ప్రకారం.. వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఫంక్షన్ హాల్ నిర్వాహకుడికి ఓ సైబర్ నేరగాడు లోకల్ నంబర్‌తో కాల్ చేశాడు. మాది ఇక్కడేనని, పలానా కాలనీ పేరు చెప్పాడు. మా ఇంట్లో శుభకార్యం ఉందని ఫంక్షన్ హాల్ కావాలని సమయం కోరాడు. మీ సర్వీస్ బాగుంటుందని మాటలు కలిపి, బుట్టలో వేసుకున్నాడు. మీకు తెలిసిన మంచి ఫొటోగ్రాఫర్, డెకరేషన్ చేసే వ్యక్తుల సెల్ నంబర్లు ఇవ్వాలని అడిగి తీసుకున్నాడు. ఆ తర్వాత వారికి ఫోన్ చేసి పలానా ఫంక్షన్ హాల్ బుక్ చేశానని, నిర్వాహకుడితో మాట్లాడితే డెకరేషన్, ఫొటోలు మీరు బాగా తీస్తారని చెప్పాడని అంటాడు. మీరు ఎక్కడ ఉన్నారో చెబితే టైం చూసుకొని వచ్చి అడ్వాన్స్ ఇస్తానని నమ్మించాడు. తర్వాత ఓ రెండు గంటల తర్వాత సదరు వ్యక్తులకు ఫోన్ చేసి నేను మీ దగ్గరికే వస్తున్నానని, అయితే అత్యవసరంగా ఒకరికి డబ్బులు పంపించాల్సి ఉందని అన్నాడు. నా ఫోన్‌లో గూగుల్ పే, ఫోన్‌పే పనిచేయడం లేదని, నా దగ్గర పూర్తి నగదు ఉందని చెబుతాడు. మీ దగ్గరికి రాగానే పూర్తి డబ్బులు ఇస్తాను అని నమ్మబలికి ఒకరి వద్ద రూ.1200,మరొకరి వద్ద రూ.1400,ఫోన్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ రావ డంతో మోసపోయామని గుర్తించి మరుసటి రోజు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రూ.2500నగదు దాటిన వాటిని మాత్రమే సైబర్ క్రైమ్ పోలీసులు పరిగణలో తీసుకునే అవకాశం ఉండగా, బాధితులు చేసేదేం లేక వెనుదిరిగారు. ఇదిలా ఉండగానే సోమవారం మరోసారి కేటుగాడు రెచ్చిపోయి శాత్రాజుపల్లి రహదారిలోని మరో ఫంక్షన్ హాల్ నిర్వాహకుడికి ఫోన్ చేసి ఇదే తరహాలో మోసానికి పాల్పడేందుకు ప్రయత్నించాడు. అయితే అప్పటికే సంతోష్ ఫోటో స్టూడియో నిర్వాహకుడు మ్యాన సంతోష్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న సదరు ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు అప్రమత్తం కాగా, ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు గౌతమి, భీమ్యానాయక్

కలెక్టరేట్, జనవరి 8: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు గౌతమి, భీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించగా, 12ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వినతులు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలన్నారు. ఏదైనా అర్జీ తిరస్కరిస్తే అం దుకు గల కారణాలు ఫిర్యాదుదారుడికి తెలియజేయాలన్నారు. ఇక్కడ ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, అధికారులు ఉన్నారు.

కంటి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

దవాఖానలో కంటి ఆపరేషన్ చేసుకున్న బాధితులతో నిపుణురాలు డా అనూషరెడ్డి

బోయినపల్లి, జనవరి 8: కొదురుపాక బీసీఎం కంటి దవాఖానలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దవాఖాన వ్యవస్థాపకుడు డా వైరాగ్యం రాజలింగం-రీటా బహదుర్‌షా సూచించారు. ఆదివారం కొదురుపాక కంటి దవాఖానలో 25మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయగా, సోమవారం వారందరికీ కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలందరికీ కంటి పరీక్షలతోపాటు ఉచితంగా ఆపరేషన్ చేసేందుకు దవాఖానను నిర్మించినట్లు తెలిపారు. దవాఖానకు వచ్చే బాధితులకు పరీక్షలు చేసేందుకు వైద్య నిపుణురాలు డా బిల్ల అనూషరెడ్డిని నియమించినట్లు చెప్పారు. ఇకనుంచి దవాఖాన సేవలను మరింత విస్తృతం చేస్తామని ప్రజలకు సూచించారు.

రాజన్న సన్నిధిలో ప్రముఖులు

వేములవాడ టౌన్, జనవరి 8: వేములవాడ రాజన్నను సోమవారం ప్రముఖులు దర్శించుకున్నారు. అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఐపీఎస్ అధికారి రాహుల్‌రెడ్డి రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకొని, ఆలయంలో పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించగా, పర్యవేక్షకుడు అల్లి శంకర్ స్వామివారి ప్రసా దం అందజేశారు. వారి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకుడు శ్రీరాములు, సీఐ కరుణాకర్ ఉన్నారు .

వివాహ వేడుకకు హాజరు

ప్రశాంత్‌యాదవ్ దంపతులను ఆశీర్వదిస్తున్న కొండూరి

సిరిసిల్ల రూరల్, జనవరి 8:తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ పరిధిలోని చింతలపల్లికి చెందిన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత చీమల ప్రశాంత్ యాదవ్ దంపతులను సోమవారం నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆశీర్వదించారు. ఇటీవలే ప్రశాంత్ యాదవ్ వివాహం జరుగుగా, వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోయినపల్లి, జనవరి 8: కోరెం గ్రామానికి చెందిన రోమాల క్రాంతి ఇటీవల అనారోగ్యానికి గురికాగా, శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి తిరిగివచ్చాడు. ఈ క్రమంలో క్రాంతిని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెన్నాడి సుధాకర్‌రావు సోమవారం పరామర్శించారు. ఆయన వెంట కోరెం సింగిల్ విండో చైర్మన్ తిపిరెడ్డి కిష న్‌రెడ్డి, వార్డు సభ్యుడు క్యాతం తిరుపతి రెడ్డి, డబ్బు గంగారెడ్డి ఉన్నారు.

నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు

కోనరావుపేట, జనవరి 8: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని ఎస్ఐ దువ్వాల ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆయన మరిమడ్ల జీపీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఇక్కడ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ చంద్రం, తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

వేములవాడ, జనవరి 8: వాహనదారులు తప్పనిసరిగా ఆర్టీఏ నిబంధనలు పాటించాల్సిందేనని వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు సోమవారం ఆయన పట్టణంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేశారు.

వృద్ధులకు ఏ లోటు రానివ్వద్దు

వృద్ధాశ్రమంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీడీపీవో అలేఖ్య

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: వృద్ధులకు ఏ లోటు రానివ్వకుండా చూసుకోవాలని సీడీపీవో అలేఖ్య సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని డేకేర్ సెంటర్‌ను ఆమె సందర్శించి వృద్ధులకు అందిస్తున్న భోజన వసతి వివరాలు తెలుసుకున్నారు. ఫిజియోథెరఫీ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏసీడీపీవో ఆనంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మోతె సరిత, హోం కోఆర్డినేటర్ ముచ్చ మమత ఉన్నారు.

భగవద్గీత ప్రవచనాలు

సిరిసిల్ల టౌన్, జనవరి 8: జిల్లా కేంద్రంలోని బీవైనగర్ హనుమాన్ ఆలయంలో సోమవారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో భగవద్గీత ప్రవచనాల కార్యక్రమం నిర్వహించారు. స్వామి యజ్ఞానంద భగవద్గీత ప్రవచనాలు ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఆదివారం సత్సంగం ఉంటుందని, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇక్కడ సజ్జనం శ్రీనివాస్, లకావత్ మోతీలాల్, గజ్జెల్లి రాంచంద్రం, కోటేశ్వరి, సత్యనారాయణ, కమలాకర్, రమేశ్ ఉన్నారు.

అవకతవకలపై ఫిర్యాదు

చందుర్తి, జనవరి 8: నర్సింగాపూర్ గ్రామంలో గల మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయంలో అవకతవకలపై గ్రామ పంచాయతీ పాలకవర్గం, దేవాలయ కమిటీ సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. పలు అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ ఉప సర్పంచ్ కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ నక్క గంగాధర్, కమిటీ సభ్యులు ఉన్నారు.

వడ్డెర సంఘ కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్, జనవరి 8: వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర దేవరాజు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెర ఓబన్న హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా గుగుల రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా యాపకాయల సతీశ్, కార్యదర్శిగా బత్తుల అశోక్‌తో పాటు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దండుగుల తిరుపతిని జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేశం ఆదేశాల మేరకు నియమించినట్లు పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా గౌరవాధ్యక్షుడు కొమ్మురాజుల ఐలయ్య, కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల వెంకటేశం, నియోజకవర్గ అధ్యక్షుడు దారంగుల ఎల్లయ్య, ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు రజినీకాంత్, ఎల్లారెడ్డిపేట మండలాధ్యక్షుడు శివరాత్రి లక్ష్మణ్, వేములవాడ అధ్యక్షుడు సూర రాము, జిల్లా కార్యదర్శి వేముల రాములు, పల్లపు శ్రీనివాస్, గండికోట రవి, తదితరులు పాల్గొన్నారు. కాగా, జిల్లా కేంద్రంలో వడ్డెర సామాజిక వర్గానికి రెండెకరాల స్థలం కేటాయించాలని, కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర దేవరాజు వినతి పత్రం అందజేశారు.

దాచారంలో మద్యం సీజ్

ఇల్లంతకుంట, జనవరి 8: దాచారంలో ఆదివారం రాత్రి పోలీసులు తనిఖీ చేశారు. 27బీరు బాటిళ్లు, 8.5లీటర్ల మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా మద్యం నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామశాఖ అధ్యక్షుడికి సన్మానం

ఇల్లంతకుంట, జనవరి 8: పొత్తూరులో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కదురు శేఖర్‌ను జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు సోమవారం సన్మానించారు. ఇక్కడ సిద్ధం నర్సయ్య, కదురు రాజేశం, ఆకుల మహేందర్, అభిషేక్, తిరుపతి, రాజు, కుమార్, రాజు, ఉన్నారు.

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు

- ప్రమాదానికి కారణమైన వ్యక్తి అరెస్ట్
- చందుర్తి సీఐ కిరణ్ కుమార్

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ కిరణ్‌కుమార్

చందుర్తి, జనవరి8: పొలాల వద్ద విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రామన్నపేటకు చెందిన బెద్రపు నరసింహారెడ్డి-వర్షిణి దంపతులు గత నెల 25న తిప్పని రాజయ్య పొలం వద్ద గల వరి నారును తీసుకెళ్లేందుకు వెళ్లారు. ఈ క్రమంలో రాజయ్య పొలం చుట్టూ ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో నరసింహారెడ్డి గాయాలయ్యాయి. ఈ మేరకు ఆయన ఠాణాలో ఫిర్యాదు చేయగా, రాజయ్యపై కేసు నమోదు చేశామని సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

బాలింత మృతి.. నాంపెల్లిలో విషాదం..